# తూతూ మంత్రంగా మెడికల్ షాపుల తనిఖీలు

**- ఇష్టం వచ్చింది రాసుకోండి..**
**- కేవలం స్టాక్ పరిశీలనకు మాత్రమే వచ్చా**
**- ప్రశ్నించిన మిడియాతో**
**- డ్రగ్ ఇన్ స్పెక్టర్ ఉమారాణి బదులు**



ఫార్మసి దుకాణాన్ని తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్ స్పెక్టర్

**మరిపెడ, జూన్ 16 (ఆంధ్రప్రభ):**ఇటీవల పత్రికల్లో ప్రచురితమైన మెడికల్ మాఫీయా కథనంపై సదరు శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. అందు లో భాగంగానే ఉన్నతాధికారుల ఆదేశాలతో సోమవారం మరిపెడ మండల కేంద్రం లోని రెండు ఫార్మసి దుకాణాలల్లో మహబూబాబాద్ డ్రగ్ ఇన్ స్పెక్టర్ ఉమారాణి తనిఖీలు నిర్వహిం చారు. అయితే తనిఖీల సమయంలో మీడియాసదరు వ్యాపార సముదాయం వద్దకు వెళ్లి ప్రశ్నించగా తాను కేవలం స్టాక్ పరిశీలనకు మాత్రమే వచ్చానని, మిగత తనిఖీలకు మరో రోజు వస్తా నంటూ బదులిచ్చారు. ఇటీవల పత్రికలో ప్రచురితమైన అంశాలపై ప్రశ్నించగా ఎవరికి నచ్చినట్లు వారు రాసుకోండి.. షాపుల నిర్వాహకులు సైతం వారి ఇష్టంగా స్టేట్ మెంట్ ఇచ్చుకునే హక్కు వారికి ఉందని తాను కేవలం స్టాక్ ఇన్, ఔట్ రిజిస్టర్లు పరిశీలను మాత్రమే వచ్చా నని తెలపటం గమనార్హం. కాగా డ్రగ్ ఇన్ స్పెక్టర్ తనిఖీలకు వచ్చిన సమయంలో దాదాపు మరిపెడ మండల కేంద్రంలోని సగానికి పైగా మెడికల్ షాపులు మూసివేసినట్లు తెలుస్తోంది. ఇన్ స్పెక్టర్ తనిఖీలకు రావటానికి సరిగ్గా ఒకరోజు ముందు నిర్వాహకులు స్థానికంగా ఓ సమా వేశాన్ని ఏర్పాటు చేసుకోవటం, మరుస టిరోజు తనిఖీలు జరగటం పలు అను మానాలకు తావి స్తోంది.

**- రూరల్ షాపులో రూ. 8వేలు.. టౌన్ రూ.10వేలు..**

మెడికల్ మాఫియా వ్యవహారంపై ఉన్నతాధికారులు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఏ మాత్రం అర్హతలు లేని వారు ఫార్మసి సర్టిఫికెట్ అద్దెకు తెచ్చుకుని షాపు నిర్వహిస్తున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని సంబంధిత శాఖ ఉన్నతాధి కారులు కఠిన చర్యలు తీసు కుంటున్నారు. అయితే కొంతమంది కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం అమా యక ప్రజల ప్రాణాల మీదకు వస్తోంది. మాము ళ్లకు ఆశపడి పర్యవేక్షణ చేయ కుండా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ అధికారి పలు మెడికల్ షాపు నిర్వాహకుల నుంచి రూ.8 వేలు, పట్ట ణానికి చెంది న పలు మెడికల్ షాపుల నుంచి రూ.10వేల వరకు వసూలు చేసి నట్లు ప్రజలు చర్చించుకుంటున్నా రు. ఉన్న తాధికారులు ఈ తతం గంపై విచా రణ జరిపి అమయాక రోగుల ప్రాణాలకు భరోసా ప్రజలు కల్పించాలని కోరుతున్నారు.

## ఆసాంఘిక కార్యకలాపాలకు

# అడ్డాగా మండల విద్యా వనరుల కేంద్రం

**కేసముద్రం, జూన్ 16 (ఆంధ్రప్రభ):**విచ్చలవిడిగా గుర్తు తెలియని వ్యక్తులు మద్యం త్రాగుతూ సీసాలు వదలడమే కాకుండా ఇతర కార్యక్రమాలకు అడ్డాగా మారిన సంఘటన కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రం.కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం, ప్రాథమిక పాఠశాలలు రెండు ఓకే ఆవరణలో కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. గత సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు అండర్ బ్రిడ్జి కింద నుండి వచ్చిన భారీ వరద నీటి దెబ్బకి చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూలీ ఎమ్మార్సీ, ప్రాథమిక పాఠశాలలు నీటమునిగాయి. ఎమ్మార్సీకి వెనుక వైపు, ప్రాథమిక పాఠశాల వైపు ఉన్న గోడ పూర్తి గా ధ్వంసం అయి , ఎటువంటి రక్షణ లేకుండా పోయింది. వరదల అనంతరం అధికారులు వచ్చి పరిశీలించి పోయినప్పటికీ, ఇప్పటికి మరవ్మతులకు నోచుకోలేదు.ఎటువంటి రక్షణ లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు ఈ చోటు అడ్డాగా మారింది. కేసముద్రం మున్సిపాలిటీ నడిబోడ్డున ఉన్న ఈ చోటును ఆకతాయిలు విచ్చలవిడిగా వాడు కుంటున్నారు. ఉదయం ఖాళీ సీసాలతో, పలిగిన గాజు పెంకులతో చెత్తాచెదారం తో ఆవరణ దర్శనమిస్తోంది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఎక్కువ సమయం ఈ ఆవరణ లో ఆడుకుంటారు. అదేవిధంగా పాఠశాల వెనుకవైపు గోడ లేకపోవడంతో పశువులు, విషపురుగులు ఆవరణలో కి ప్రవేశిస్తున్నాయి. మళ్ళీ వర్షాకాలం ప్రారంభం కావస్తుంది. తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి.ఇప్పటికైన ఉన్నతాధికారులు ఈ విషయాన్ని పరిశీలించి , ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయడానికి ఆదేశాలు ఇవ్వాలని, ఆకతాయిల అడ్డకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



విద్యా వనరుల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు తాగి పడేసిన మద్యం సీసాలు

## యువకుడు ఆత్మహత్య

**ఎల్కతుర్తి జూన్ 16 (ఆంధ్రప్రభ) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జై బాలాజీ స్టోన్స్ ఫ్యాక్టరీలో సోమవారం ఉదయం 8:30 గంటలకు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజేంద్ర కుమార్ జాగర్ (21) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే వరుసకు బావ అయినటువంటి భగవాన్ రామ్ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రం సికర్ జిల్లా గోగావాస్ నివాసి అయిన రాజేంద్ర కుమార్ జాగర్ గత రెండు నెలల నుండి ఎల్కతుర్తి జై బాలాజీ స్టోన్స్‌లో హెల్పర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రాజస్థాన్లో తన భార్య ఏడు నెలల గర్భవతిగా ఉండడంతో నా భార్య దగ్గర ఉండి అన్ని విధాల చూసుకోలేకపోతున్నానని బాధపడుతూ ఉండేవాడని రెండు నెలల తర్వాత పనిచేయగా వచ్చిన జీతం డబ్బులతో రాజస్థాన్ వెళ్లి బాగా చూసుకుంటానని చెప్పాడని వివరించారు. సోమవారం ఉదయం 8 గంటలకు జై బాలాజీ స్టోన్స్ నందు పనికి వచ్చి కొద్దిసేపటికి రూమ్ కి వెళ్లి తిరిగి పనికి రాకపోయేసరికి వచ్చి చూడగా తాను ఉంటున్న రేకుల షెడ్ రూమ్ లో ఇనుప పైపుకు కరెంటు సర్వీస్ వైర్ తో ఉరివేసుకొని వేలాడుతుండగా క్రిందకి దించి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడని జీవితంపై విరక్తితో చనిపోవాలని ఉద్దేశంతో రూములో ఎవరు లేని సమయం చూసి ఉరివేసుకొని చనిపోయాడని మృతుని బావ అయిన భగవాన్ రామ్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



తండ్రికి తలకొరివి పెడుతున్న కూతురు

**చెన్నారావుపేట,జూన్ 16(ఆంధ్రప్రభ) :** కూతురే కొడుకై తండ్రికి తలకొరివి పట్టిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కుసుమ నర్సుమల్లు (86) అను వ్యక్తి గుండెపోటుతో మృతి చెందారు. మృతుడికి నలుగురు కుమార్తెలున్నారు. కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతురు స్వరూప హిందూ సాంప్రదాయం ప్రకారం తన తండ్రికి తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించారు.

## మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

**- ఇద్దరు కుమారులపై కేసు నమోదు**
**అంత్యక్రియలో పోలీసులు బందోబస్తు**



మధునమ్మ (ఫైల్)

**చిట్యాల, జూన్ 16 (ఆంధ్రప్రభ) :** ఇంటి స్థల వివాదంలో కుమారులు దూషించడంతో మనస్థాపం చెంది కట్కూరి మధునమ్మ ( 60 )తల్లి పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నా యి. మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన కట్కూరి సమ్మయ్య మధునమ్మ దంపతుల కుమారులు రమేష్ శ్రీనివాసులు ఇంటి స్థలం విషయంలో గత 45 రోజులు గా గోడలు జరుగుతున్నాయి, దీంతో సమ్మయ్య మదనమ్మ దంపతులు పోలీసులను ఆశ్రయించారు, సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆదివారం ఇద్దరు కుమారులు తల్లినిదూషించడంతోమనస్థాపం చెందిన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగినట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక సివిల్ ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు రిఫర్ చేశారు. పరకాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందు ఆదివారం రాత్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు. తన తల్లిని కుమారులు దూషించడంతో పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న ట్లు మృతురాలు కూతురు ముత్యాల రజిత స్థానిక పో లీసులకు ఫిర్యాదు చేసింది. కూతురు ఫిర్యాదు మేరకు కుమారులు రమేష్, శ్రీనివాస్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మధునమ్మ అంత్యక్రియలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# క్రైం న్యూస్

## ఆగి ఉన్న బస్సును ఢీ కొన్న ఆటో

**-మహిళ మృతి**



మాలోతు అమల(ఫైల్)

ఆంధ్రప్రభ క్రైమ్, మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిదిలోని బేతోలు భజన తండా వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ అక్కడిక్కడే మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మహబూబాబాద్ నుండి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు బేతోలు శివారు తండా వద్ద కొందరు ప్రయాణికులను దింపేందుకు నిలుపగా వెనుకాల నుంచి వస్తున్న ఆటో బస్సును ఢీ కొట్టింది. ఈప్రమాదంలో బయ్యారం మండలం అల్లిగూడెం శివారు బొడ్డెతండా నుంచి కురవి దేవాలయానికి ఆటోలో తమ కుటుంబంతో పాటు వస్తు మ్నాలోత్ అమల 25 మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మరికొందరు గాయల పాలు కాగా వారిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



బొల్ల నాగరాజు(ఫైల్ఫోటో)

**ఇనుగుర్తి, జూన్ 16 (ఆంధ్రప్రభ):**పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలోని కోమటిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బొల్ల నాగరాజు కొన్నాళ్లుగా మతిస్థిమితం లేక, మానసిక అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆదివారం రోజున సాయంత్రం సమయంలో ఊరికి చివరన వారి వ్యవసాయ భూమి దగ్గర గడ్డి మందు త్రాగడంతో చుట్టుపక్కల వాళ్ళు గమనించి 108 కి అంబులెన్స్ లో మహబూబాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం రోజున ఉదయం సమయంలో చనిపోవడం జరిగింది. బొల్ల నాగరాజు తండ్రి అబ్బయ్య చిన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



మృతుడు కుమారస్వామి

**కరీమాబాద్, జూన్ 16 (ఆంధ్రప్రభ) :** భూమి కబ్జాకు గురైంద ని ఆవేదనకుగురై బాధితుడు పోలేపాక కుమారస్వామి ఆత్మహత్యా యత్నా నికి ప్రయత్నం చేసి వరంగల్ ఎంజీఎం యందు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఈనెల 9న బండి కుమార్ స్వామి, పులి రంజిత్ రెడ్డి, తాళ్ల మల్లేశం అనే వ్యక్తులు పోలేపాక కుమారస్వామి భూమి విషయంలో బెదిరింపులకు గురి చేయగా ఆ బెదిరింపులకు భయపడి వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేయగా ఆయన శరీరం 80 శాతం కాలిన గాయాలతో వరంగల్ ఎంజీఎం యందు చికిత్స పొందుతున్నారు. పలువురు దళిత హక్కుల సంఘం నేతలు ఆయ నను పరామర్శించారు. మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని ఎంజీఎం సూపరింటెంట్‌కు విజ్ఞప్తి చేశారు. మెరుగైన చికిత్స అందుతున్న క్రమంలోనే పోలేపాక కుమారస్వామి మృతి చెందారు. కుమారస్వామి మృతికి కారకులైన వ్యక్తులను నగర బహిష్కరణ చేయాలి. కుమార స్వామిని బెదిరింపులకు గురిచేసి ఆత్మ హత్య యత్నానికి కారకులైన బండి కుమారస్వామి, పులి రంజిత్ రెడ్డి తాళ్లపల్లి మల్లేశంపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించి నగర బహిష్కరణ విధించాలని డిహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సంఘీ ఏలేందర్ డిమాండ్ చేశారు. లేనిచో దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నల్ల బెల్లం పట్టివేత

**నర్సింహులపేట, జూన్16 (ఆంధ్రప్రభ) :** రెండు బస్తాల నల్ల బెల్లం,ఐదు బస్తాల పటికీ పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ తెలిపారు.సోమవారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని లాలి తండాలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత నల్ల బెల్లం, పటికీ స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-06-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516638 | కేతిరెడ్డి సంతోష్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్